## ప్రజా వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్ .!

-సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**తాండూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

కేంద్రంలోని ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజావ్యతిరేకంగా ఉందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్ అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా బుధవారం సిపిఎంపార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాండూరుపట్టణంలోని అంబేద్కర్ విగ్రహంముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజావ్యతిరేకంగా ఉందని, కేంద్రబడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక వసతులకు కేటాయింపులు తగ్గించి, సంపన్నులకు రాయితీలు పెంచిందని, సామాన్య ప్రజలకు తీరనిద్రోహం చేసిందని విమర్శించారు. వెంటనే బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతంచేసి సబ్సిడీ పెంచాలని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మహిబూబ్, లాలప్ప, వెంకటేష్, బాలస్వామి, శేఖర్ పాల్గొన్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## సరస్వతీశిశుమందిర్‌లో పోషకుల సమావేశం

**షాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

షాబాద్ మండలంలోని శ్రీసరస్వతీశిశుమందిర్ ఉన్నత పాఠశాలలో బుధవారం పోషకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రవీంద్రశర్మ జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించి మాట్లాడారు. శిశుమందిరాలకు పిల్లలను ఎందుకు పంపాలి? దానివలన కలిగే లాభమేమిటి అనే విషయంపై పోషకులకు చక్కగా ఉదాహరణతో వివరించారు.

అదేవిధంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మన పాఠశాలకు, ప్రైవేట్ పాఠశాలలకు ఉన్న వ్యత్యాసాలను తెలియజేశారు. శిశుమందిరాలకు పిల్లల్ని పంపించడం వలన స్వయంకృషితో తమకాలపైన సమాజానికి సేవచేసే దృక్పథం విద్యార్థులలో పెరుగుతుంది అని తెలియజేశారు. 32మంది పోషకులు, ప్రధానాచార్యులు, కమిటీసభ్యులు పాల్గొన్నారన్నారు. ఈకార్యక్రమంలో తిరుమలేష్, మనోహర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రమేష్, జానంపేట శివరాజ్‌గౌడ్, రఘునందన్, తదితరులు పాల్గొన్నారు.

## యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

-పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ



ఎంపి డికె అరుణకు ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఎలికట్టగ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ యూత్ సభ్యుడు మాధవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో పాల్గొని ఛత్రపతి శివాజీకి ఆమె నివాళులర్పించారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, యువమోర్చ రాష్ట్ర నాయకుడు వంశీకృష్ణ, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకుడు యెంకనోళ్ల వెంకటేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, యూత్‌సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపి డికె అరుణ మాట్లాడుతూ మొఘల్‌చక్రవర్తులు ఈదేశంలో హిందూ దేవుళ్ల దేవాలయాలను కూల్చివేస్తూ, హిందూ మహిళలను, అమ్మాయిలను బలాత్కారంచేస్తూ, హైందవధర్మంపై దాడిచేస్తున్న వేళ తల్లి జిజియాబాయి ప్రేరణతో పెరిగిన ఛత్రపతి శివాజీ మొఘల్ చక్రవర్తులకు ఎదురుతిరిగి పోరాడిన యోధుడని వివరించారు. ఛత్రపతి శివాజీ హిందూదేవాలయాలకు అండగా హిందూధర్మ రక్షకుడిగా నిలిచాడని, మహిళలంటే అపారమైన గౌరవం ఉండే ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈసందర్భంగా ఛత్రపతి శివాజీ యూత్‌సభ్యుడు మాధవ్, బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్రనాయకుడు యెంకనోళ్ల వెంకటేష్ ఎంపి డికె అరుణకు ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని బహూకరించారు.

## మహనీయుల అడుగుల్లో యువతరం నడవాలి

-శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్



శివాజీవిగ్రహాన్ని ఆవిష్కరించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ధారూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

ఛత్రపతి శివాజీ లాంటి మహనీయుల అడుగుల్లో యువతరంనడవాలని తెలంగాణరాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎబ్బనూరుగ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన శివాజీవిగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ఎంతోమంది వీరులను తయారుచేసిన వీరపురుషుడు అని కొనియాడారు. దేశంకోసం ప్రాణాలను వదిలేందుకు సైతం సిద్ధపడాలని శివాజీ సూచించినట్లు గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మాన్సింగ్, వికారాబాద్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ అశోక్, మాజీ జెడ్పిటిసి రాములు, మాజీ పిఎస్ఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, ఎబ్బ నూర్ మాజీ సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి తోట రవి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళాలో చేవెళ్ల ఎంపి



ప్రయాగ్‌రాజ్ సంగమంలో పుణ్యస్నానాలు చేస్తున్న ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి దంపతులు

**వికారాబాద్ రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

మహాకుంభమేళాలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బుధవారం పుణ్యస్నానాలు ఆచరించారు. కొండా విశ్వేశ్వర్ కుటుంబసమేతంగా ప్రయాగ్‌రాజ్‌లోని సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13నుంచి ఫిబ్రవరి 26వరకు జరుగుతున్న 144 సంవత్సరాలకు ఒక్కసారివచ్చే మహాకుంభమేళాకు రావడం గొప్ప అదృష్టమని ఆయన అన్నారు. ఇప్పటివరకు దాదాపుగా 50 కోట్లమంది హిందువులు ఈమహాకుంభమేళాలో పాల్గొనడం ఎంతో గొప్పవిషయమన్నారు. ఆధ్యాత్మిక, సనాతనధర్మం కాపాడటానికి భారతీయజనతాపార్టీ నిరంతరము కృషి చేస్తుందని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్‌ప్రజలు, దేశప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నామని తెలిపారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధి

-ఎఎంసి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి



సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, ఫిబ్రవరి 19, ప్రబాతవార్త:**

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధిపథంలో పయనిస్తున్నాయని కోటపల్లి మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దేముల్‌మండలం రెగొండిగ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ రూ.5లక్షలతో సిసిరోడ్డుపనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి, యువనాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్‌సర్కార్ పనిచేస్తోందని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మెన్ జీతేందర్‌రెడ్డి, క్రిస్టియన్‌మైనార్టీ అధ్యక్షులు కందనెల్లి కిరన్, సీనియర్‌నాయకులు జనగాం విజయ కుమార్, కోహీర్ రవి, డివై నర్సిములు, యండి మైపూస్, పీటర్ యాదప్ప, యండి మైమూద్, మానెయ్య, పుల్లమొల్ల బందెయ్య, కూరటి భీమయ్య, కోనేరు అనంతయ్య, జంగాల లింగేష్, పాపయ్య, చంద్రయ్య, యండి హాజీపాష్, వెంకటయ్య, రత్నం పాల్గొన్నారు.

# బ్యాంకులు వందశాతం రుణాలు ఇచ్చి లక్ష్యాన్ని చేరాలి

-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి





డిసిసి, డిసిఎల్ఆర్‌సి బ్యాంకర్లసమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

జిల్లాలోని అన్ని బ్యాంకులు వందశాతం రుణాలు ఇచ్చి లక్ష్యాన్నిచేరుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్, డిసిసిచైర్మన్ విజయేందర్‌రెడ్డి బ్యాంకర్లకు సూచించారు. విద్య,గృహరుణాలకు సంబంధించి ఈఆర్థిక సంవత్సరంలోపు లక్ష్యాలను పూర్తిచేయాలని ఆయన సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లాకలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. 2024-2025ఆర్థికసంవత్సరానికిమూడవ త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమశాఖలద్వారా ఆర్థికసంవత్సరం ముగింపులోగా విద్య,గృహరుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వార్షిక రుణప్రణాళిక(ఎసిపి)కింద బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఎజెండా అంశాలు పలువాటిపై సమీక్షించారు. రానున్న 2025-26సంవత్సరానికి నాబార్డ్‌ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరదీపికను ఆయన ఆవిష్కరించారు. నాబార్డ్ ప్రతిజిల్లాకు ప్రతిసంవత్సరం ప్రొటెన్షియల్‌లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పిఎల్‌పి)ని సిద్ధం చేస్తుందన్నారు. ప్రాధాన్యత విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక,ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుందన్నారు. దీన్ని ఆధారంగా చేసుకుని జిల్లాలోని లీడ్‌బ్యాంక్ జిల్లాలోని వివిధ బ్యాంకుల ద్వారా అమలుచేయటానికి వార్షికక్రెడిట్ ప్లాన్‌ను సిద్ధంచేస్తుందన్నారు. దీనిప్రకారం మేడ్చల్ జిల్లాకు సంబంధించి 2025-26 సంవత్సర పిఎల్‌పిని బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్‌కోసం రూ.469.66కోట్లు, వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలకోసం టర్మ్‌లోన్స్‌కు రూ 893.53కోట్లు, వ్యవసాయం, మౌలిక సదుపాయాలకోసం రూ.246.31కోట్లు, అనుబంధ కార్యకలాపాలకోసం రూ.1383.58కోట్లు, సూక్ష్మ, చిన్న,మధ్యతరహాసంస్థలు (ఎంఎస్ఇ) కోసం రూ. 23042.33కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగాలకు రుణాలు విద్య, హౌజింగ్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రెవెన్యూబుల్, ఎనర్జీ మొదలైనవాటి కోసం రూ. 2121.73కోట్లతో సహా జిల్లా మొత్తం ప్రాధాన్యత రంగానికి రూ.28157.15కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసిందన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్‌తో పాటు నాబార్డ్ డిడిఎం అఖిల్ పున్నా, ఎల్‌డిఎం శివప్రసాద్, ఆర్‌బిఐ ఎజిఎం లక్ష్మిశ్రావ్య, జిల్లా సంక్షేమశాఖ అధికారులు, బ్యాంక్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తామేమీ తక్కువ కాదు అని నిరూపించాలి

-అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి





విద్యార్థినులతో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

అబ్బాయిల కంటే తామేమీ తక్కువ కాదు అన్నట్లుగా అమ్మాయిలు అన్నింటిలో రాణించి నిరూపించుకోవాలని అసిస్టెంట్‌కలెక్టర్ ఉమాహారతి అన్నారు. బుధవారం జిల్లాలోని మహిళా,శిశుసంక్షేమశాఖలోని మహిళాసాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో..బేటీ పడావో పది సంవత్సరాల వేడుకల్లో భాగంగా వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని కెజిబివి పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, కోకో ఆటల పోటీలు వికారాబాద్ కెజిబివి పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్యతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. కబడ్డీ, కోకోజట్టుతో మొదటగా మండలస్థాయిలో,తదనంతరం నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో కబడ్డీ, కోకో మొదటిస్థానంలో దారూర్ కెజిబివి విద్యార్థులు నిలిచారు. ఈసందర్భంగా అసిస్టెంట్‌కలెక్టర్ ఉమాహారతి మాట్లాడుతూ, అమ్మాయిలు అన్నిరంగాల్లో అబ్బాయిలను మించి రాణించాలని, సమాజంలో ప్రతి తల్లిదండ్రులు అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా చూడాలని అన్నారు. విద్యార్థులు తమహక్కులను తెలుసుకొని తమహక్కులను పొంది జీవించాలని దృఢసంకల్పంతో ప్రతివిద్యార్థి ఉండాలన్నారు, ఆత్మస్థైర్యంతో విద్యార్థినులు సమాజంలో ధైర్యంగా నిలబడాలని అన్నారు. చదువుతోపాటు ఆటలుకూడా చాలాముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని కెజిబివి ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళాసాధికారత బృందసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

-మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ



హోమం వద్ద పూజలు చేస్తున్న ఎంపి డికె అరుణ

**షాద్‌నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని, అప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీఉమామహేశ్వర, అభయాంజనేయస్వామి దేవాలయ ఆవరణలో నాగ ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల అందరు కలిసిమెలిసి ఉంటారని అన్నారు. ఆమెకు ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మయ్యగౌడ్, అర్చకులు భరత్‌బృందం, బిజెపినాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అంతకుముందు హోమంలో పాల్గొన్నారు. పూజారి రాజేశ్వరస్వామిబృందం ఎంపి డికె అరుణతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈకార్యక్రమంలో వివిధపార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం శివాజీ జయంతి సందర్భంగా బస్టాండ్‌వద్ద గల శివాజీ విగ్రహానికి పూలమాలలువేసి ఆమె నివాళులర్పించారు.

## నాటుసారా తయారీదారులపై కేసు నమోదు



నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించిన ఎక్సైజ్ పోలీస్‌లు

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

అక్రమంగా నాటుసారాను తయారుచేస్తున్న వారిని ఎక్సైజ్ పోలీస్‌లు పట్టుకొని కేసులు నమోదుచేయడం జరిగింది. రంగారెడ్డి ఎక్సైజ్ కమిషనర్, డిపిఈఓ వికారాబాద్ ఆదేశాలతో బొంరాస్‌పేట్ మండలపరిధిలోని పాలబాయితాండ, బాపల్లితాండ, మేడిచెట్టుతాండ, బొడబండతాండలతో ఎక్సైజ్ పోలీస్‌లు దాడులుచేయడంతో అక్రమంగా సారా తయారుచేస్తున్నవారిపై నాలుగుకేసులను నమోదుచేయడం జరిగింది. సారా తయారీకి ఉపయోగిస్తున్న 160లీటర్ల బెల్లం పానకంను పట్టుకొని పోలీసులు ధ్వంసంచేయడం జరిగింది. అక్రమంగా నాటుసారా తయారీకి సంబంధించిన వస్తువులు కలిగి ఉన్న వారిపై కేసులు నమోదుచేసి చట్టపరమైనచర్యలు తీసుకోవడం జరుగుతుందని కొడంగల్ ఎక్సైజ్ సిఐ వెంకటేష్, ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. అలాగే నాటుసారా, కల్తీకల్లు, అక్రమమద్యం, గంజాయివంటి మత్తుపదార్థాలు ఉన్నా, అమ్మినా రవాణా చేసినా అలాంటివారి సమాచారం తెలిస్తే 8712658751 నంబర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసి ఎన్‌ఫోర్స్‌మెంట్ రంగారెడ్డి, డిటిఎఫ్ వికారాబాద్, ఎస్‌ఎచ్‌ఓలు కొడంగల్, పరిగి, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో పటిష్ఠ బందోబస్తు నిర్వహించాలి

-ఎస్పీ కె.నారాయణరెడ్డి



హెలిప్యాడ్ ఏర్పాటును పరిశీలిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

**దుద్యాల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

ఈ నెల 21 న పోలేపల్లి ఎల్లమ్మ జాతర, బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతున్న సందర్భంగా బుధవారం జిల్లాఎస్పీ కె.నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సర్కిల్‌ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, దుద్యాల్ ఎస్సై యాదగిరితోకలసి ముందస్తుగా బందోబస్ ఏర్పాట్లను పరిశీలించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ సమస్యలు లేకుండా పటిష్ఠ బందోబస్తు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పోలేపల్లి దేవస్థాన చైర్మన్ జయరాములు, ఈవో రాజేందర్‌రెడ్డి, కమిటీసభ్యులు బ్యాగరీ నరసింహులు, తదితరులు ఉన్నారు.

## సౌత్‌సెంట్రల్ రైల్వే జిఎంని కలిసిన మేడ్చల్ నాయకులు



రైల్వే జిఎం అరుణ్‌కుమార్‌జైన్‌ను కలిసిన మేడ్చల్ నాయకులు

**మేడ్చల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌ను సందర్శించిన సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌ను స్థానిక మేడ్చల్ నాయకులు కలిసి రైల్వే గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. బ్రిడ్జి పనులు మొదలై నాలుగు సంవత్సరాలు దాటినా పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా అధికారికి వివరించారు. కిలో మీటర్ ప్రయాణానికి 10 కిలో మీటర్ల దూరం తిరిగి రావాల్సి వస్తున్నదని, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, విద్యాలయాలు, కళాశాలల బస్సులు, అంబులెన్సులకు చాలా కష్టంగా మారిందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కౌడె మహేష్, ఆయా పార్టీల నాయకులు రాకేష్, శ్రీదర్, శంకర్, సత్యనారాయణ, హన్మంత్‌రెడ్డి, అర్జున్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని బీహార్‌వాసి ఆత్మహత్య

**పూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

చెట్టుకు ఉరివేసుకొని బీహార్‌కుచెందిన ఓవ్యక్తి ఆత్మహత్యచేసుకున్న సంఘటన వికారాబాద్‌జిల్లా చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎఎస్ఐ సత్యయ్య కథనం ప్రకారం, బీహార్‌రాష్ట్రానికి చెందిన చోటు మాంజీ(44) అనే వ్యక్తి పూడూరు మండలపరిధిలోని కంకల్-పెద్దఉమ్మెంతాల్ గ్రామాల మధ్యలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యచేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో బుధ వారం సంఘటనాస్థలానికి చేరుకున్న చెన్‌గోముల్ పోలీసులు మృతుడి పక్కన ఆధార్‌కార్డు ఉండడంతో మృతుడు బీహార్ రాష్ట్రవాసిగా గుర్తించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

## ఘనంగా శివాజీ జయంతి ఉత్సవాలు

ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే, నేతలు

**తాండూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

హిందూ ఆదర్శప్రాయుడు శివాజీజయంతి ఉత్సవాలు తాండూరులో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో వివిధ రాజకీయ పార్టీల నేతలు, పట్టణ ప్రముఖులు, వివిధసంఘాల నేతలు పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో పాటు తాండూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, పట్టణ ప్రముఖులు, నేతలు, హిందూ ఉత్సవ సమితి, భజరంగదళ్, హిందూవాహిని ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని కాళికాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాజీమహారాజ్ భారీ విగ్రహంతో శోభాయాత్ర ప్రారంభించారు. కాళికాదేవి ఆలయంనుంచి ఇందిరాచౌక్ మీదుగా శివాజీచౌక్ వరకు భారీ శోభాయాత్రను నిర్వహించారు. మరోవైపు శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించేలా పోలీసులు భారీబందోబస్తు ఏర్పాటుచేశారు.

## అప్పులు తీర్చలేక మహిళ ఆత్మహత్య

**పరిగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

వికారాబాద్‌జిల్లా పరిగిమండలం, నజీరాబాద్ తండాకుచెందిన కాట్రావత్ భారతి పొలంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకొంది. వివరాలప్రకారం నజీరాబాద్ తండాకుచెందిన భారతి ఇంటిరుణం తీర్చలేకపోవడం,పొలంలోవేసిన బోర్లుపడకపోవడంతో మనస్తాపానికిగురై ఆత్మహత్య చేసుకున్నదని, మంగళవారంసాయంత్రం ఇంట్లోనుండివెళ్లిందని, బుధవారంఉదయం పొలానికి వెళ్లిచూడగా కరెంటుస్తంభానికి ఉరివేసుకొని ఉన్నదని, మృతిపై ఎలాంటి అనుమానంలేదని మృతురాలి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## బస్సు ఢీకొని బాలుడి మృతి

**బషీరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

బస్సు ఢీకొని ఏడేళ్ళబాలుడు మృతిచెందిన సంఘటన బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం టాకీ తాండకుచెందిన రాథోడ్ వెంకటేష్, సావిత్రి దంపతుల కుమారుడు శ్రీరామం ఇంట్లో ఆడుకుంటూ ఒక్కసారిగా రోడ్డుపైకి రావటంతో తాండూర్ నుండి క్యాద్గిరావైపు వెళ్తున్న బస్సు ఢీకొంది. ప్రమాదంలో తీవ్రగాయాలైన బాలుడిని తల్లిదండులు తాండూర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు.

## అలుగు యథావిధిగా పునరుద్ధరణ : డిఇ ఉదయ్‌భాస్కర్


వివరాలు తెలుసుకుంటున్న డిఇ ఉదయ్‌భాస్కర్

**దుండిగల్, ఫిబ్రవంరి 19 ప్రభాతవార్త:** దుండిగల్ పురపాలిక సంఘం పరిధి దుండిగల్‌లోని చిన్నదామెర చెరువు అలుగు తొలగించడంతో పాటు చెరువులో మురుగు నీరు చేరుతుందని ముదిరాజ్ సంఘం నుండి అందిన ఫిర్యాదు మేరకు బుధవారం నీటిపారుదల శాఖ డిఇ ఉదయ్‌భాస్కర్ చెరువును సందర్శించారు. అలుగు, మరుగు నీరు మళ్ళింపులను పరిశీలించారు. ఈసందర్భంగా డిఇ మాట్లాడుతూ చెరువు అలుగును గతంలో మాదిరిగా యాథావిధిగా పునురుద్ధరించాలని ముదిరాజ్ సంఘం సభ్యులకు సూచించారు. అదే విధంగా తగిన ప్రతిపాదనలు పంపి చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు చేపడుతామని హామినిచ్చారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు కావలి గణేష్,మాజీ కౌన్సిలర్ అమరం గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బండారి మహేష్,మాజీ వార్డు సభ్యులు పిట్ల సత్యనారాయణముదిరాజ్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన నవీన్‌కుమార్ మాదిగ


గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కల్సిన ముప్పిడి నవీన్‌కుమార్ మాదిగ

**బేగంపేట ఫిభ్రవరి 19,ప్రభాతవార్త**

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను దళిత చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పిడి నవీన్‌కుమార్ మాదిగ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసారు.సికింద్రాబాద్ లోని ఇఫ్లూ యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమానికి విచ్చేసిన గవర్నర్ ను నవీన్‌కుమార్ కలిసారు.గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ప్రజా సమస్యలపై దళిత చైతన్య సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని,ఈ సందర్భంగా గవర్నర్‌కు నవీన్ కుమార్ వివరించారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా


ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్న దృశ్యం.

**బేగంపేట ఫిభ్రవరి 19,ప్రభాతవార్త**

బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో బుధవారం టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో అనుదీప్ ఫౌండేషన్ మరియూ మాజిక్ బస్ ఫౌండేషన్ సౌజన్యంతో 15కంపెనీలతో డ్రైవ్ నిర్వహించారు.ఈ జాబ్ మేళాలో 347మంది విధ్యార్ధినులు రిజిస్టర్ చేసుకున్నారు.వీరందరికీ వివిధ అంశాలలో పరిక్షలు నిర్వహించారు. ఉద్యోగాలకు ఎంపికైన వారి వివరాలను త్వరలోనే తెలియజేస్తామని కంపెనీల ప్రతినిధులు తెలిపారు.డిగ్రీ స్థాయిలో విద్యను అభ్యసిస్తున్న పేద మరియూ మధ్య తరగతి యువతులకు ఈ జాబ్ డ్రైవ్ ఒక చక్కని అవకాశం అని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ త్రిపురం భాస్కరరెడ్డి తెలిపారు.ఈ మెగా జాబ్ మేళాలో టీఎస్‌కేసీ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.శారదాదేవి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆనీ షెరాన్,టీఎస్‌కేసీ మెంటార్ అబ్దుల్ వాజిద్ కళాశాల సిబ్బంది,విధ్యార్ధినులు పాల్గొన్నారు.

## ఆస్థిపన్నును తగ్గించాలని ఎమ్మెల్యేకు వినతి

**నార్సింగి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో ఆస్థిపన్నును పేద ప్రజలు మోయలేనంత భారీగా పెంచారని, దాన్ని తగ్గించి పేదలకు ఊరట కలిగించాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు కాంగ్రెస్ నేత హరీష్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా హరీష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్‌లో కూడా లేనంత భారీగా బండ్లగూడ కార్పోరేషన్‌లో అధికారులు ప్రజలపై ఆస్థి పన్నులు విధిస్తున్నారన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఏటేటా ఇష్టానుసారంగా పెంచుతున్న ఆస్థి పన్నులను కట్టలేక అవస్థలు పడుతున్నారన్నారు. అనేకమార్లు ఆస్థి పన్నులు తగ్గించాలని కోరుతూ పాలకవర్గ సభ్యులకు, అధికారులకు విన్నవించినా ఎవరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అందించిన వినతిపత్రంను చదివిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఆస్థి పన్నులను తగ్గించాలని ఆదేశించారని హరీష్‌గౌడ్ పేర్కొన్నారు. ప్రజల సమస్య ల పట్ల వేగంగా స్పందించే గుణం ఉండడం వల్లనే వరుసగా నాలుగు సార్లు ప్రకాశ్‌గౌడ్‌ను ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే స్పందన పట్ల హరీష్‌గౌడ్ సంతోషంను వ్యక్తం చేశారు.

## సాయన్నకు నివాళులర్పించిన మహేశ్వర్ రెడ్డి

IN THE COURT OF THE
HONBLE II ADDL DISTRICT
JUDGE, AT : L.B. NAGAR
O.S.No. 379 of 2024
Between:
Teegala Jeevan ...Plaintiff
And
Sri Balaji Developers Rep.
By its Partners & others
...Defendants
To,
Marri Pradeep Reddy S/o M. Madhava Reddy, Aged about 33 years, Occ. Business, R/o H.No. 16-A-168, Brindavan Colony, Road No. 5, Near Sri Sri Homes, Almasguda main road, Hyderabad - 500112 Defendant No.2
Sri Kandakantla Srikanth S/o. K. Malla Reddy, Aged about: 36 years, Occ: Business, R/o. H.No. 1-150, Brahamanpally, Abdullapurmet Mandal, R.R. Dist.
...Defendant No. 4
Please take notice that the above plaintiff filed suit for Claim for recovery of amountand the said petition stand posted for your appearance on 28-02-2025 before the above court. Please do appear before the said court on the said date at 10.30 a.m. in person or through counsel, failing which the matter will be decided in your absence.
By order of the court
J. Rajeshwar Rao
G. Ravinder Goud &
C. Neelima
Advocates for plaintiff
H.No.16-11-1/5/11, Saleemnagar, Malakpet, Hydrabad-500036.
Phone: 9848994225

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే జి.సాయన్న వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం 7వ వార్డు లాల్‌బజార్ చౌరస్తాలో ఏర్పాటు చేసి వర్ధంతి వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపా ధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి పాల్గొని నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు ప్యారసాని శ్యామ్‌కుమార్, లోకనాధం, నళిని కిరణ్, అనితా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.


ఛత్రపతి శివాజికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు


ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్


శివాజీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్


బేగంపేటలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ర్యాలీలో పాల్గొన్న బీజేపీ శ్రేణులు


ఖానాపూర్ గ్రామంలో శివాజి జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్న యువకులు, పుర ప్రముఖుల దృశ్యం.


ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అడిక్‌మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్


అడ్డగుట్టలో ఛత్రపతి శివాజీకి నివాళులర్పిస్తున్న బిజెపి అధ్యక్షుడు భరత్ గౌడ్ తదితరులు


బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద ఛత్రపతి శివాజీకి నివాళులర్పిస్తున్న జంపన ప్రతాప్ తదితరులు


సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద శివాజీ కటౌట్‌కు నివాళులు అర్పిస్తున్న సిపిఐ నేతలు


వివేకానంద్‌నగర్ కాలనీలోని రోడ్డు నెంబర్ 9లో ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు.


హైదర్షాకోట్ బొడ్రాయి వద్ద శివాజీ జయంతి వేడుకలను జరుపుకుంటున్న నర్సింగ్‌రావ్, రాజిరెడ్డి, ప్రమోద్ తదితరుల దృశ్యం.


ఛత్రపతి శివాజీమహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ భజరంగ్‌సేనా

# ఛత్రపతి శివాజీ మహారాజ్‌కి ఘన నివాళి

## భవన నిర్మాణాలకు ఇసుక ఉచితంగా ఇవ్వాలి

-తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్


కార్మిక వెల్ఫేర్ బోర్డు కార్యదర్శి డాక్టర్ గంగాధర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు) ప్రతినిధులు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** భవన నిర్మాణాలకు ఇసుక ఉచితంగా ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డులో గత ఆరు నెలలుగా ఆన్లైన్ సక్రమంగా పనిచేయని కారణంగా పెండింగ్ క్లెయిమ్స్ రెన్యువల్స్ నమోదు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల నాయకులతో నియమించాలని కోరుతూ కార్మిక శాఖ అదనపు కమిషనర్, వెల్ఫేర్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఇ.గంగాధర్‌ను తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరు రాములు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.రామ్మోహన్‌రావు, ఆర్.కోటంరాజు, ఉపాధ్యక్షుడు కె.జంగయ్యలతో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది. అన్నిరకాల నిర్మాణాలకు ఇసుక ఫ్రీగా ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డులో ఆన్లైన్ అప్డేట్ పేరుతో ఆరు నెలలుగా కార్మికుల పేర్ల నమోదు. రెన్యువల్, క్లైమ్స్ క్లియర్ వంటి సేవలు స్థంభించాయి. ఆన్లైన్ సేవలను వెంటనే పునరుద్ధరించాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలని, బోర్డు నిధులు దుబారా కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని, కోటి రూపాయల పైన వ్యయంతో నిర్మించే నిర్మాణాలపై 2 శాతం సెస్సు వసూలు చేయాలని, గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిల్సు కార్మికులకు అందించుటకు నిబంధనలు రూపొందించాలని, ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు. దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, వివాహ కానుకలను రూ. లక్షకు పెంచాలని, ఖాళీగా ఉన్న ఏఎల్, ఏసీఎల్, డిసిఎల్, జూనియర్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని, కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్, పిల్లలకు స్కాలర్షిప్లు, గృహవసతి, అడ్డాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, 2009లో నమోదు చేసుకున్న కార్మికుల కార్డులు యుద్ధ ప్రాతిపదికన రెన్యువల్ చేయాలని, ఈశ్రమ్ గుర్తింపు కార్డులను భవన నిర్మాణ కార్మికులందరికీ అందజేయాలని, ప్రమాదాలకు గురైన కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలని, ప్రాజెక్టులు, రోడ్లు, పెద్ద పెద్ద కంపెనీలు, ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులు, వలస కార్మికులు అందరినీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బోర్డులో నమోదు చేసి సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి


తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, జేఏసీ గౌరవ అధ్యక్షుడు రంగారెడ్డి, సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రాంరెడ

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమబోర్డును ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ టేబుల్ సమావేశం ఉద్యమకారుల జేఏసీ సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని, ఉద్యమకారులకు నెలకు రూ.30వేల గౌరవ వేతనాన్ని ప్రతినెలా ఇవ్వాలని తీర్మాణించింది. జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, జేఏసీ గౌరవ అధ్యక్షుడు రంగారెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమంలో పనిచేసి లబ్ధిపొందని కళాకారులను సాంస్కృతి సారధిలోని వివిధ పోస్టులలో అవకాశం ఇవ్వాలని, ఉచిత బస్సు పాసులు, 250 గజాలు ఇంటి స్థలతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి అందజేయాలని, ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారులను మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర రాష్ట్రాల్లో ఉద్యమకారులకు ఆర్థిక సహకారాలు అందిస్తున్నట్లుగా తెలంగాణ ఉద్యమకారులకు నెలకు రూ.30వేల గౌరవ వేతనాన్ని ప్రతినెలా ఇవ్వాలని, అమరవీరుల స్మృతి వనము 100 ఎకరాలలో ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యమకారులకు ఆరోగ్య భీమా రూ.20 లక్షల వరకు ఏర్పాటు చేసి ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు సంక్షేమ నిధిని అందించి తెలంగాణ ప్రతి జిల్లాలోని అమరులైన ఉద్యమకారులకు స్మారక భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు సోమన్న, యాదగిరి, చంద్రన్న, ప్రసాద్, మాధవి, యాదగిరి, ఏ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణాన్ని అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోండి

### - తహసిల్దార్‌కు మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ,గ్రామస్తుల వినతి




**శంషాబాద్. ఫిబ్రవరి 19. ప్రభాతవార్త :**

శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న మల్లన్న గుడి పనులను అడ్డుకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శంషాబాద్ తాసిల్దార్ రవీందర్ దత్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. పెద్ద షాపూర్ సర్వే నంబర్ 244లో ఉన్న ప్రభుత్వ భూమిలో గ్రామస్తులందరూ చందాలు వేసుకొని మల్లన్న గుడి నిర్మిస్తున్నారని మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ తాసిల్దార్ కు వివరించారు. ఈ భూమి గతంలో కాసారం పద్మమ్మ కుటుంబానికి ప్రభుత్వం కేటాయించగా ఆ భూమిని ఇతరులకు విక్రయించుకున్నారని తెలిపారు. దీనితో రెవెన్యూ అధికారులు పీవోటీ చట్టం కింద దాన్ని స్వాధీనం చేసుకొని ఒక ఎకరా 14 గుంటల భూమిని పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించారు. 20 గుంటల భూమిని అగ్నిమాపక శాఖకు కేటాయించారు. కోతి స్థలం ఉండడంతో గ్రామస్తులు అందరూ కలిసి మల్లన్న గుడి నిర్మిస్తున్నారని ఆయన వివరించారు. ఈ విషయమై గతంలో తాము అధికారులకు కూడా సమాచారం ఇవ్వగా వారు నోటిమాటగా కట్టుకోమని సూచించారని తెలిపారు. కాగా పద్మమ్మ వారసులమంటూ కొంత మంది వచ్చి గుడి నిర్మాణాన్ని అడ్డుకొని పనులను నిలిపివేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దేవాలయ నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నిర్మాణం హ్యాపీగా జరిగేలా చూడాలని చెక్కల ఎల్లయ్య అధికారులను కోరారు. తాసిల్దార్ ను కలిసిన వారిలో మాజీ ఉప సర్పంచ్ బుద్ధం మహేందర్ యాదవ్. నారాయణ యాదవ్. గోపనమోని మల్లేష్ యాదవ్. బొద్దం కృష్ణ యాదవ్. శ్రీశైలం యాదవ్. గోపనమోని వెంకటయ్య. శ్రీకాంత్ యాదవ్. కన్నా. శ్రీనివాస్. జి రఘు. కృష్ణ. శంకర్. శేఖర్. చంద్రకాంత్. పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారి ఆలయ అభివృద్ధికి అన్నివిధాలా తోడ్పాటు : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్


శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయం జగద్గిరిగుట్ట కమిటీ చైర్మెన్ రేగోడు ప్రవీణ్‌గుప్తా, ఉప్పల రమేశ్‌గుప్తా, నేతి శంకర్‌గుప్తా ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

జగద్గిరిగుట్ట శ్రీవాసవి దేవస్థాన కమిటీ చైర్మెన్ రేగోడు ప్రవీణ్‌గుప్తా, ఉప్పల రమేశ్‌గుప్తా, నేతి శంకర్‌గుప్తా ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయ అభివృద్ధికి పూర్తి సహయ, సహకారాలను ఒదిస్తానని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ హామీ ఇచ్చారు. బుధవారం జగద్గిరిగుట్ట శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయ కమిటీ ప్రతినిధులు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్‌ను కలిసి హైడ్రా అధికారుల నుండి వచ్చిన నోటీసును చూపించి తగిన సహయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా ఆయన జగద్గిరిగుట్ట శ్రీవాసవి దేవస్థాన కమిటీ చైర్మెన్ రేగోడు ప్రవీణ్‌గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేశ్‌గుప్తా, ప్రధానకార్యదర్శి చిగుళ్లపల్లి లక్ష్మణ్‌రావు, వైస్ చైర్మెన్ నేతి శంకర్‌గుప్తా, లతోపాటు కమిటీ ప్రతినిధులతో మాట్లాడారు. జగద్గిరిగుట్టలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయ అభివృద్ధికి తను శాయశక్తులా తోడ్పడతానని హామీఇచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయ అభివృద్ధికి పూర్తి చర్యలు తీసుకుని ఆలయపేరు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా జగద్గిరిగుట్ట శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయ కమిటీ చైర్మెన్ రేగోడు ప్రవీణ్‌గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేశ్‌గుప్తా, ప్రధానకార్యదర్శి చిగుళ్లపల్లి లక్ష్మణ్‌రావు, వైస్‌చైర్మెన్ నేతి శంకర్‌గుప్తా, ఉపాధ్యక్షులు లక్ష్మి నర్సయ్యగుప్తా తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి : టిఎన్‌జిఓ


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిన్ని కలిసి సెంట్రల్ టిఎన్‌జిఓ ప్రతినిధుల బృందం

**గోషామహల్,ఫిబ్రవరి 19ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు పెండింగ్ బిల్లులు రాకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,పిఆర్‌సి పెండింగ్,డిఏలు, సిపిఎస్ రద్దు,కొత్త జిల్లాలో అదనపు క్యాడర్స్, ఉద్యోగుల హెల్త్ కార్డ్స్ తదితర అంశాలపై పట్ల ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి పరిష్కరించాలని తెలంగాణ నాన్ గజిటెడ్‌సెంట్రల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ విజ్ఞప్తి చేశారు.ఈమేరకు అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు,ముత్యాల సత్యనారాయణ గౌడ్,రంగారెడ్డి జిల్లాఅధ్యక్షులు లక్ష్మన్‌తో కలిసి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై చర్చ జరిగినట్లు చెప్పారు. టిఎన్‌టిఓ సంఘం ఉద్యోగుల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై వినతిపత్రం అందచేయడం జరిగిందన్నారు.అందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిస్పందించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను,న్యాయపరమైన సమస్యలను పరిష్కరించేందుకుగాను కృషి చేస్తామనిహామి ఇచ్చినట్లు చెప్పారు.ఉద్యోగులు ఎవరు కూడా ఆందోళన చెదవద్దన్నారు.ఇప్పుడున్న పరిమితిని పెంచి రాబోయే రెండు,మూడునెలలో పెండింగ్ బిల్లులు లేకుండ చేస్తామన్నారు.పెండింగ్‌లో ఉన్న డి.ఏ.లు,వేతన సవరణ గాని,ఆరోగ్య పథకం,కంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దుగాని, గచ్చిబౌలి ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ఇతర సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు

-కండువాగప్పి పార్టీలో స్వాగతం పలికిన దశరథ్ నాయక్



**కడ్తాల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**

కడ్తాల్ మండల పరిధిలోని గోవిందాయి పల్లి తండా గ్రామపంచాయతీ నుండి పలువురు యువ కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్ పార్టీ లో చేరారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ యువకులను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ కండువా కప్పి పార్టీలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి పాలన నచ్చక బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. బీఆర్‌ఎస్ లో చేరిన వారిలో కేతావత్ గణేష్, పాత్లావత్ జైపాల్, కెతావత్ గోపాల్, సభావత్ మునిందర్, సభావాత్ దశరథ్, సభావత్ నరి, సభావర్ మల్లేష్ లను స్థానిక నాయకులతో కలిసి పార్టీలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్, ప్రియా రమేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు సంతోష్ కుమార్, గోపాల్, అంజి, శివరాం, దాస్య, గోపాల్, శ్రీకాంత్, పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ యువతకు ఆదర్శం



**అత్తాపూర్ ఫిబ్రవరి19,ప్రభాతవార్త :** శివాజీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని ఆధ్వర్యంలో శివాజీ చత్రపతి యూత్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సుల్గ్ వెంకటేష్ పాల్గొని ప్రసంగించారు. మన భారతదేశం ఇప్పుడు ఈ పరిస్థితుల్లో ఉందంటే దానికి కారణం చత్రపతి శివాజీ మహారాజ్ ని యువతను ధైర్య శ్వాసాలు నింపడానికి వారి కవితలు చదవాలని ఛత్రపతీ శివాజీని యువతకు ఆదర్శంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ విజయ్ కుమార్ జయనంద్ రెడ్డి కిరణ్ చారి జగన్ శేఖర్ యూత్ సభ్యులు అక్షయ్ బంటు సాయిరాం బంటు శివనంద్ వనం సురేందర్ భరత్ కుమార్ భరత్ చారి మనీష్ రాజా సదాశివ్, హేమంత్ శివకుమార్ సిద్దు వినాయక మనీష్ ఠాక్రే తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**శంషాబాద్. ఫిబ్రవరి 19. ప్రభాతవార్త :**

హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను శంషాబాద్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు వివేకానంద గుప్త. ఉపాధ్యక్షుడు ఈదుల నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్ కాలనీలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శివాజీ మహారాజ్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని వారు పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు శివాజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ధర్మ పరిరక్షణ కోసం హిందూమత రక్షణ కోసం ఆయన చేసిన సేవలు అనితర సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాజు. ప్రధాన కార్యదర్శి సురేష్ చారి. కోశాధికారి శ్యాంసుందర్రావు. ప్రచార ప్రముఖ్ ప్రవీణ్. గోరక్ష ప్రముఖ కోడూరి ఉదయ్. సందీప్ గౌడ్. బజరంగ్ దళ్ అంజన్. రాజు. ఎర్ర రాఘవేందర్. రామ్ రెడ్డి. కర్రె నరసింహా.గోటూరి పవన్ గౌడ్ పాల్గొన్నారు.



కొమురవెల్లిలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### గ్రామ గ్రామాలన బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** కోట్లాది భారతీయులకు స్ఫూర్తి..మరాఠా యోధుడు, భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను బుధవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ఆయా మండలాల కేంద్రాలో గ్రామాల్లో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించి బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్ర పటాలలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**కొమురవెల్లిలో...**

కొమురవెల్లిలో శ్రీమల్లికార్జున స్వామి దేవాలయయం ఆవరణలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. హనుమాన్ దేవాలయం నుంచి ఘనంగా శోభా యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ, మండల ప్రజలు పాల్గొన్నారు.

**మిరుదొడ్డి మండలంలో...**

మండల పరిధిలోని అరేపల్లి గ్రామంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అరే క్షత్రీయ కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో అరే క్షత్రీయ కుల సంఘం నాయకులు నరసింగరావు, రాములు, రాజు, తిరుపతి, యాదవరావు, భూపతిరావు, పద్మారావు, అనిల్, నవీన్, మాజీ సర్పంచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని మిరుదొడ్డిలో హిందూ ఐక్య వేదిక సభ్యులు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కానుగంటి శ్రీనివాస్, మొగుళ్ల అయిలయ్య, మొగుళ్ల మల్లేశం, సదానందరెడ్డి, గొట్టం రవి,బోయిని చంద్రకుమార్, బయ్యారం రమేష్, గంజి కొండల్‌రెడ్డి,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్‌లో...**



మర్కుక్‌లో శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నేతలు

**మర్కుక్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు అంజిరెడ్డి, సత్యం, శంకర్‌రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో ఒక శివాజీని తయారు చేయాలి



కుకునూరుపల్లిలో శివాజీ జయంతి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కొండపాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల కేంద్రంలో బుధవారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని గ్రామంలోని ప్రధాన వీదుల గుండా నిర్వహించారు. ర్యాలీలో మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు. కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ దేశ సేవ కోసం ప్రతి ఇంట్లో ఒక శివాజీని తయారు చేయాలని కోరారు.వివిధ పార్టీల, కుల సంఘాల, యువజన సంఘాల సభ్యులు, విశ్వహిందూ పరిషత్, బిజెపి అనుబంద సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దుద్దెడలో...**



దుద్దెడలో శివాజీ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

**కొండపాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**చత్రపతి శివాజీ పరిపాలన కాలంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేసిన గొప్ప రాజు అని మాజీ సర్పంచ్ అరెపల్లి మహదేవ్, మాజీ ఎంపిటిసి గురజాడ బాలాజీ అన్నారు. బుధవారం కొండపాక మండల పరిధిలోని దుద్దెడలో అరె సంక్షేమ సంఘం, హిందూ వాహిని సంయుక్తధ్వర్యంలో వీర శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీదుగ గుండా బైకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉన్న శివాజీ విగ్రహనికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గుండెల్లి అంజనేయులు, మంచాల చిన్న శ్రీనివాస్, నీల సత్యం, సుదర్శన్, నరహరి, కాటా రమేష్, శ్రీకాంత్, కర్ణాకర్, వెంకటరమణ, రాజేశ్వర్‌రావు, బాలయ్య, సురేష్, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**కొండపాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** స్వయం పరిపాలనతో విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చునని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. బుధవారం తిప్పారంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దొనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. అనంతరం అయన మాట్లాడుతూ స్వయం పరిపాలన వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. విద్యార్థులు బాధ్యతలు తెలుసుకుంటారని వివరించారు. డిఈఓగా తేజశ్రీ, ఎంఈఓగా దీపిక, హెచ్ఎంగా తసీమ్, ఉపాధ్యాయులుగా రిత్విక, కావ్య, ప్రణవి, కనకరాజు, అన్వేష్, రాజేష్, అసదుల్లా, శివానంద్, రిషి, మెరాజ్ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సిఆర్‌పి సంతోష్, హెచ్ఎం చిల రవి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి పాల్గొన్నారు.



స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించిన దృశ్యం

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం : నీలం మధుముదిరాజ్

**పటాన్ చెరు, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధుముదిరాజ్ అన్నారు. ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం గజ్వేల్ పట్టణంలోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మద్దతుగా సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ తుంకుంట నర్సారెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల, పట్టభద్రుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. పదేళ్ల అధికారంలోఉన్న బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన జీవన్‌రెడ్డి నిరుద్యోగుల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలపై పోరాటం చేశారన్నారు. నిరుద్యోగుల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అనుగుణంగా ఒక్క ఏడాదిలోనే 56 వేలకు పైగా కొలువులు ఇచ్చి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు. ఒకవైపు వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తూనే మరోపక్క రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకుని వస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్న విషయాన్ని గమనించాలని కోరారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నిరుద్యోగుల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి పాలనకు మద్దతునిచ్చి పట్టబద్రులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి , డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్షరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, పట్టభద్రులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న నీలం మధు ముదిరాజ్



స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులైన విద్యార్థులు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**గుమ్మడిదల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కానుకుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధన చేశారు. మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు, తరగతి ఉపాధ్యాయులుగా 5వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. చందా రెడ్డి, ఉపాధ్యాయులు టీ. వినోద, రాములు, టీ. ఆరోగ్యమ్మ, సీ. సుజాత, ఉషలు పర్యవేక్షించి బాగా బోధించిన వారికి బహుమతులు అందజేశారు.

## బొల్లారంలో వైభవంగా భూ సమేత వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవాలు

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** బుధవారం పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుజాత మహేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భూసమేత వెంకటేశ్వరస్వామి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధుముదిరాజ స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, కార్మిక సంఘం నాయకులు వరప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు తలారి కృష్ణ, శంకర్, రాజ్ గోపాల్, ధర్మరావు, బాలరాజు, ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీకి గీతం ఘన నివాళి

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, పటాన్‌చెరు సమీపంలో రుద్రారంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు శివాజీ అజేయస్ఫూర్తిని, దార్శనిక నాయకత్వాన్ని, భారత చరిత్రకు చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ వీ.ఆర్.శాస్త్రి, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ జి.శివకుమార్, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ఆర్.బందన్ కుమార్ మిశ్రా, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ వంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అధ్యాపక సభ్యులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి, శివాజీ మహారాజ్ శాశ్వత వారసత్వాన్ని, ఆయన నిలబెట్టిన విలువలను ప్రతిబింబిస్తూ, ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పించారు.

## విద్యార్థులు సమయాన్ని వృధా చేయొద్దు

### డిఇవో రాధాకిషన్

**శివ్వంపేట, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త) :** ప్రతి ఒక్క విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దిష్టి సాధించాలని డిఇఒ రాధా కిషన్ అన్నారు. బుధవారం మండలంలోని చండి, దొంతి, కొంతన్‌పల్లి, శివ్వంపేట పాఠశాలను డీఈవో రాధాకిషన్ పర్యటించారు. ఈ సందర్భంగా డీఈఓ రాధాకిషన్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో మంచి ఆహారం తీసుకోవాలని ప్రతిఒక్క విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఉన్న డౌట్లనుతీర్చి పదవ తరగతి విద్యార్థులు 100 పాస్ అయ్యేవిధంగా కృషి చేయాలని ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు తప్పకుండా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చ నాయక్,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సిఆర్‌పి రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం : డాక్టర్ సారిక

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సారిక సూచించారు. బుధవారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా సంఘాలు, విఓఏ, సబ్ కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సారిక మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు లేని జీవితం కొరకు తమ జీవనశైలి, ఆహారపు ఆటవాట్లు ఎంతో ముఖ్యమన్నారు. పోషక ఆహారంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపిఎం నాగరాజు, అంగన్‌వాడి సూపర్‌వైజర్ నాగమణి, సీసీలు సత్యనారాయణ, బేతయ్య, ఆబేద్ తదితరులు పాల్గొన్నారు.



బీరప్ప విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్

## దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలు : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అక్క మహంకాళి సహిత కామరతి బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని కోరారు. దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, లింగారెడ్డి, మెరాజ్ ఖాన్, సందీప్, రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శప్రాయం..**

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామంలోగల శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గ్రామస్తులు వీరేశం గౌడ్, సంతోష్, భవేశ్, సందీప్, వేణుగోపాల్, వినోద్, బలరాం, అజయ్, నవీన్ రెడ్డి, లక్ష్మణ్, శివ, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ హౌజ్ నిర్మాణానికి భూమిపూజ



న్యాల్‌కల్‌లో మోడల్ హౌజ్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం పక్కల గల ఇందిరా క్రాంతి పథకం కార్యాలయం ముందు ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవరెడ్డి, ఎంపిడిఓ కవలాస్ రాజశేఖర్, పంచాయితీ కార్యదర్శి ధన్‌రాజ్, ఎపిఓ రంగారావు, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, నాయకులు సతీష్‌కులకర్ణి, భద్రుస్వామి, అడివప్ప, జక్కుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి పలువురి చేరిక

**నర్సాపూర్, ఫిబ్రవరి 19. ప్రభాతవార్త :** ఎమ్మెల్యే సునీతారెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ మేరకు నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురుమ నవీన్, ఆంజనేయులు, నితిన్, పవన్, ప్రశాంత్, మనోహర్ తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ లో చేరిన వారికి ఎమ్మెల్యే సునీతా రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. .



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్

## సిద్దిపేట పేరును అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత కెసిఆర్, హరీష్‌రావులదే : మాజీ ఎమ్మెల్సీ

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** సిద్దిపేట పేరును అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుకు దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలో బుధవారం 40 యేండ్ల చిన్ననాటి మిత్రులతో కలిసి ఆయన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారూఖ్‌హుస్సేన్ తన చిన్ననాటి మిత్రులతో కలిసి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు.కెసిఆర్ అభివృద్ధికి నాంది పలికితే హరీష్‌రావు అందలం ఎక్కించారని తెలిపారు. అంతకు ముందు సిద్దిపేటకు చెందిన 40 యేండ్ల చిన్ననాటి మిత్రులు సిద్దిపేటలో జరిగిన అభివృద్ధిని పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. రంగనాయకసాగర్, కోమటిచెరువు అందాలు, మెడికల్ కళాశాల, కలెక్టరేట్ తదితర అభివృద్ధి పనులను వారు స్వయంగా చూసి సంతోషం వ్యక్తం చేశారు. గతంలో సిద్దిపేటలో ఎన్నో సమస్యలు ఉండేవని అప్పటి సిద్దిపేటకు ఇప్పటి సిద్దిపేటకు చాలా తేడా ఉందన్నారు. తాము ఎక్కడ నివసించిన సిద్దిపేట వాసులమేనని చిన్ననాటి మిత్రుల తమ జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. కార్యక్రమంలో నెలిమెల్లి సికెందర్, కాచం కాశీనాథ్, జహీర్ ఎక్బాల్, అబిద్ అలీ, జుబేరి హుస్సేన్, తబరక్ అలీ, షకీ హమ్మద్ అయజ్ తదితరులు పాల్గొన్నారు.

## పారుపల్లి ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



పారుపల్లి ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** స్వయం పరిపాలనతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని హెచ్ఎం చల్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని పారుపల్లి వీధి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం పరిపాలన వల్ల విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చునన్నారు. డిఈఓగా లోకేష్, డిప్యూటీ డిఈఓగా మహలక్ష్మి, ఎంఈఓగా అబ్దుల్ రహమాన్, హెచ్ఎంగా రుచిక, ఉపాధ్యాయులుగా 10వ తరగతి విద్యార్థులు దేవి విశ్వతేజ, కార్తిక్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

## క్రీడాకారులకు అండగా ఉంటా : కనకయ్యముదిరాజ్

**మర్కుక్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):** గ్రామీణ క్రీడాకారులకు ఎల్లప్పుడూ నావంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. మండల పరిధిలోని దామరకుంటలో పది రోజులుగా ఏకలవ్య కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు తనవంతుగా రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పత్తి బాబు, మాజీ సర్పంచ్ భాస్కర్, నాయకులు చంద్రంగౌడ్, మహేష్, లతీఫ్, బాల్‌నర్సయ్య పాల్గొన్నారు.

## దబ్బెట ముత్తయ్య మృతి బాధకరం

**కొండపాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికుడు దబ్బెట ముత్తయ్య మృతి సిఐటియుకు తీరనిలోటని సిఐటియు జిల్లా కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య అన్నారు. మంగళవారం సిర్సనగండ్లకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు ముత్తయ్య మరణించడంతో బుధవారం దబ్బెట ముత్తయ్య మృత దేహం పై పుష్ప గుచ్చం ఉంచి నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మృతునికి ఎర్రజెండా అంటే ఎంతో నమ్మకంతో ఉండేవాడని, అయన మృతి బాధకరమన్నారు. మృతుని కుటుంబ సభ్యులను ఒదార్చి, పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు పశువుల యాదగిరి, సిఐటియు జిపి నాయకులు జాలిగామ ప్రభాకర్, పల్లె శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

**వెల్దుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో బుధవారం పోలీ సుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఫోన్‌లో వచ్చే ఓటీపీలు ఎవరికి చెప్పకూడదని, అలాగే ఎవరైనా అపరిచితులు ఫోన్‌ల ద్వారా మెసేజ్‌లు పంపినా వాటిపట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తుకు దూరంగా ఉండాలి : ఎఎస్ఐ

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:**

మత్తు పదార్థాలు సేవించడం వల్ల శారీరకంగా,మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని ఏఎస్ఐ లక్ష్మణ్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలో మత్తు పదార్థాల వాడకం వల్ల జరిగే అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత, విద్యార్థుల పట్ల తల్లితండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. గంజాయి,మత్తు పదార్థాల బానిసగా మారి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు.

## అప్పులబాధతో యువకుడు ఆత్మహత్య

**వర్గల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):** అప్పులబాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వర్గల్ మండలం గౌరారం గ్రామంలో చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చింతల వెంకటేష్(30) అనే యువకుడు తెలిసిన వారి వద్ద సుమారు రూ.5 లక్షల వరకు అప్పు చేశాడని, అప్పు తీర్చే మార్గం లేక జీవితంపై విరక్తిచెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య చింతల రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం వెంకటేష్ మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## మహిళ అదృశ్యం.. కేసు నమోదు

**వెల్దుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఉప్పులింగాపూర్ తండాకు చెందిన కేతావత్ రవి భార్య లక్ష్మీ (32) అతనితో గొడవ పడి ఈ నెల 18వ తేదీన వెల్దుర్తిలో నర్సాపూర్ పల్లె వెలుగు బస్ ఎక్కి బిడ్డ చదివే స్కూల్‌కి వెళ్తున్నా అని చెప్పి వెళ్లి తిరిగి రాలేదని పోలీసులకు భర్త రవి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్దుర్తి పోలీసులు తెలిపారు.

## బొమ్మ, బొరుసు ఆడుతున్న యువకులు అరెస్టు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** పట్టణంలో బొమ్మబొరుసు ఆడుతున్న వారిని బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలో బొమ్మ బొరుసు ఆడుతున్న రఘుపతి, ప్రకాష్,అనిల్‌లను పట్టుకొని వారి వద్ద ఉన్న నగదు, మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మహిళ అదృశ్యం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** వివాహిత అదృశ్యమైన ఘటన చిన్నశంకరంపేటలో ఆదివారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన యాదమ్మ(42) గత ఆదివారం సాయంత్రం ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. కుటుంబసభ్యులు బంధువుల ఇండ్లలో వెతికిన ఆమె ఆచూకీ లభించలేదు. భర్త ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. ఎవరికైన ఆచూకీ తెలిస్తే 8179100867, 9182187272,9949402774 నంబర్‌లకు తెలపాలని వారు సూచించారు.

# నర్సాపూర్ లో మూడవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**నర్సాపూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**

నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని ప్యారా నగర్‌లో నిర్మిస్తున్న డంపు యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ పట్టణంలో జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంతో మూడవ రోజుకు చేరుకున్నాయి. డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా నర్సాపూర్ పట్టణంలో జెఏసి అధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరహారదీక్షలకు గుమ్మడిదల, నల్లవల్లి, ఫ్యారా నగర్ గ్రామాలకు చెందిన మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున తరిలి వచ్చి ఈ దీక్షలకు తమ సంఘీబావం తెలియజేశారు. అనంతరం వారు నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో తమ అటవీ ప్రాంతంలో డంపుయార్డు వద్దు పచ్చని అడివే మాకు ముద్దంటు నినాదాలు చేశారు. నర్సాపూర్ అడవి ప్రాంతంలో ప్యా రానగర్ లో నిర్మిస్తున్న డంపుయార్డ్‌ను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జెఏసీ నాయకులు మాట్లాడుతూ ప్యారా నగర్ లో డంప్ యార్డ్ నిర్మాణం జరిగితే నర్సాపూర్ చెరువు, అడవులు పూర్తిగా కలుషితం అవుతాయని అన్నారు. డంపు యార్డు హఠావో నర్సాపూర్‌కు బచావో అన్న నినాదంతో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈ రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఇక్కడి నుండి డంపుయార్డు పూర్తిగా ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మరింత ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు, మాజీ కౌన్సిలర్లు గోడ రాజేందర్, ఆంజనేయులు గౌడ్, రామచందర్ దావూద్, హెచ్‌వి రమణారావు. జగదీష్, బిక్షపతి, హబీబ్ ఖాన్, డి. ఆంజనేయులుగౌడ్, రాకేష్‌గౌడ్, రిజ్వాన్, మిరియాల శేఖర్, గున్నాల గోపిగౌడ్, సాగర్, మల్లేశం, గుమ్మడిదల, నల్లవల్లి, ఫ్యారానగర్ గ్రామాలకు చెందిన మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నర్సాపూర్ జెఏసి నాయకులు

## సనాతనధర్మ పరిరక్షకుడు శివాజీ

-మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్ పట్టణంలో శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా హిందూవాహిని, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పట్టణ రహదారులపై భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి హాజరైన మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి, జాతీయవాదం అలవర్చుకున్న శివాజీ ఆనాటి రాజులకాలంలో ఛత్రపతి శివాజీ సనాతనధర్మాన్ని స్థాపించాడని, 17ఏళ్ల వయసులోనే తిరుగుబాటుచేసి గొప్పయోధుడిగా శివాజీ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ రాష్ట్రనాయకుడు బండారు రమేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, బిజెపి నాయకుడు చెట్ల వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్, రమేష్, శంకర్, మహేష్, విజయ్, వంశీ, ఋషికేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**శివాజీ స్ఫూర్తిని గుండెల్లో పెట్టుకోవాలి...**
ప్రతిచోట శివాజీ విగ్రహాలను పెట్టుకోవడం కాదని, ప్రతి ఒక్కరు ఆయన పోరాటస్ఫూర్తిని గుండెల్లో నింపుకొని పనిచేయాలని షాద్‌నగర్ కాంగ్రెస్ యువనాయకుడు గొటిక గోపాల్‌రెడ్డి అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం అయ్యవారిపల్లిగ్రామంలో శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వీరశివాజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వాలీబాల్‌పోటీని ప్రారంభించారు. అదేవిధంగా ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో ఛత్రపతి శివాజీ 395వ జయంతివేడుకలను గ్రామయువకులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.

## బహుజనుల ప్రతినిధి ఛత్రపతి శివాజీ

-బీఎస్పీ రంగారెడ్డిజిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్



ఛత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
ఛత్రపతి శివాజీ జయంతిని బిఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సొంటె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ఇంచార్జి, షాద్‌నగర్ బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. బహుజనులందరు పండగగా నిర్వహించాలని, శివాజీ మహారాజ్ మనువాద పీష్వా బ్రాహ్మణుల ప్రతినిధి కాదు, బహుజనుల ప్రతినిధి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో కోశాధికారి గాదిపాక మోజస్, అసెంబ్లీ సోషల్ మీడియా ఇంచార్జి కొండేటి మహేందర్, మండల అధ్యక్షుడు శివగల ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు కోస్గి రాజు, మాజీ తాలుకా అధ్యక్షుడు పొట్ట నరసింహులు, మున్సిపాలిటీ అధ్యక్షుడు నీరటి రాజు, సభ్యులు కొండేటి శరత్‌చమార్, కమ్మదనం జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ సేవలు మరువలేనివి



శివాజీవిగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్

**కీసర, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
శివాజీ సేవలు మరువలేనివని నాగారం మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ బిజెపి పట్టణ అధ్యక్షులు కొండబోయిన నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో సాయిసంజీవనినగర్ కాలనీలోని శివాజీవిగ్రహంవద్ద శివాజీ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీకౌన్సిలర్లు మనిగంటి సురేష్, జిల్లా కార్యదర్శులు గణపురం శ్యాంసుందర్, బొమ్మిడి బుచ్చిరెడ్డి, మాజీకౌన్సిలర్ నాయకులు లక్ష్మీ, సీనియర్‌నాయకులు నర్సి కిషోర్‌గౌడ్, మామిడి జంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, అల్లూరి శ్రీనివాసరాజు, సూర్యశేఖర్‌రెడ్డి, నిత్యానందం, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కర్ర వెంకటేశ్వర్లు, మాదవరావు, జూపల్లి నరేష్, రాజేష్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, మల్లేష్, మధుగౌడ్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

-ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రణయ్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రణయ్, నూతన కమిటీ సభ్యులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
విద్యార్థులతో పెట్టుకుంటే బిఆర్ఎస్‌కు పట్టినగతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ అన్నారు. స్కాలర్‌షిప్స్ లేకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని, దాంతో విద్యార్థులు పైచదువులకు వెళ్లలేకపోతున్నారని అన్నారు. గత మూడుసంవత్సరాలనుండి ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు అద్దెలకోసం కిరాయిలకులేక, సెమిస్టర్ పరీక్షలు నిర్వహించలేని ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే కాలేజీ యాజమాన్యాలతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

**నూతన డివిజన్ కమిటీ ఎన్నిక...**
జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా ఆర్యన్, సెక్రెటరీగా శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా సుమయర్, శివకరన్, సాగర్, సహాయ కార్యదర్శులుగా ఓంకార్, శివసాయి, గిరిధర్, సభ్యులుగా యశ్వంత్, ఆదిల్, అఫ్జన్, సల్మాన్, నెహ్రూ, వినయ్, అశోక్, సమీ తదితరులు ఎన్నుకున్నారు.

# మహిళలు ఆర్థికంగా రాణించాలి

-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
మహిళలు స్వశక్తితో ఆర్థికంగా రాణించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారం ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న సందర్శంగా నియోజకవర్గంలోని 105మంది ఎస్సీ మహిళలకు పట్టణంలోని ధర్మవిద్యాలయంలో కుట్టుమిషన్లను సర్టిఫికెట్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కుట్టుమిషన్లతో మహిళలు ఇంటివద్దనే ఉంటూ ఉపాధి సమకూర్చుకోవచ్చని అన్నారు. రాష్ట్రప్రభుత్వం సహకారంతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు కుట్టుమిషన్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం టైలరింగ్‌కు మంచి డిమాండ్ ఉందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా ఉన్నప్పుడు వికారాబాద్ నియోజకవర్గానికి టెక్స్‌టైల్‌పార్కు తీసుకురావాలని ప్రయత్నాలు చేశామని, భూమి కూడా సేకరించామని, మళ్లీ ఇప్పుడు టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఇచ్చిన కుట్టు మిషన్లకు పనికల్పించే బాధ్యతను తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో పెద్ద ఎత్తున అభివృద్ధిచేయడానికి నిధులు మంజూరు చేయిస్తున్నామని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఈఏడాది బడ్జెట్‌లో ఎస్సీల అభివృద్ధి కోసం 21,874 కోట్ల రూపాయలు కేటాయించిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. అంతకుముందు టిక్కెట్ కౌంటర్లు ఉండేదని, ఒక్కోసారి డబ్బులు లేకపోతే ప్రయాణం క్యాన్సిల్ చేసుకునే వారని, ఇప్పుడు ఆ ఇబ్బందిలేదని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వస్తుందని, ఇంతకుముందు రూ.1200 ఉండేదని తెలిపారు. 200యూనిట్లలోపు కరెంటు వినియోగించేవారికి 0బిల్లు వస్తుందని, రూపాయి కూడా కరెంటుబిల్లు చెల్లించాల్సిన పనిలేదని అన్నారు. ఈవిధంగా ఈ మూడుపథకాలతో ఒక్కో ఇంట్లో నెలకు వెయ్యినుండి 2వేలరూపాయలు ఆదా అవుతున్నాయని పేర్కొన్నారు. ఇంటికి దీపం ఇల్లాలు అన్నవిధంగా ఇందిరమ్మ ఇళ్ళను కూడా మహిళల పేరుమీదనే మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ఇస్తున్నామని, పేద మహిళలకు నెలకు 2,500 రూపాయలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని, గతంలో సీఎం కెసిఆర్ 7లక్షలకోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని ఆగం చేసి అప్పులపాలు చేశారని ఆరోపించారు. ఆర్థిక పరిస్థితులు చక్కబడగానే త్వరలోనే ఈపథకం, దీనితో పాటుగా కాలేజీలకు వెళ్లే అమ్మాయిలకు స్కూటీలు ఇవ్వడం, కళ్యాణలక్ష్మి పథకానికి తులం బంగారం కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సుధీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్, మాజీ కౌన్సిలర్ అర్థ సుధాకర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య కళ్యాణం చూతము రారండి

**నందిగామ, ఫిబ్రవరి 19, పభాతవార్త:**
నందిగామ మండలం వెంకమ్మగూడ శివారులో ఉన్న శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణం, జాతరవేడుకలను ఈనెల 26నుండి మార్చి2 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయపూజారి ఎం.వీరేశంస్వామి తెలిపారు. కార్యక్రమానికి మండల ప్రజలే కాకుండా, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, శివస్వాములు, భక్తులు, అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మండలంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**పెద్దేముల్, పిబ్రవరి 19, ప్రభాతవార్త:**
మండలంలోని పెద్దేముల్, మంబాపూర్,గాజీపూర్ తదితర గ్రామాలలో బుదవారం శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ శివాజీ అత్యంత పరాక్రమవంతుడు, దైర్యం, వీరత్వానికి ప్రతిక అని గుర్తుచేశారు. భారతమాత ముద్దుబిడ్డ, దీరత్వానికి, దేశభక్తికి మారుపేరు శివాజీమహరాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాడెపల్లి రాము, మారుతిచారి, గోపాల్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, నారాయణ,సంగెం వెంకటయ్య, బాలప్ప, రాము, మల్లప్ప, గోపాల్, శివాజీ యువజనసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానా నిర్మాణానికి నిధులమంజూరుతో హర్షం

**కొడంగల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**
కొడంగల్ పట్టణంలో శిథిలావస్థలో ఉన్న షాదీఖానా నిర్మాణం కోసం సిఎం రేవంత్‌రెడ్డి, పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి సహకారంతో నిధులను మంజూరు చేయడం జరిగిందని ఎంఐఎం తాలుకా అధ్యక్షులు గుల్షన్ అన్నారు.షాదీఖానా నిర్మాణం కోసం 2.50కోట్ల రూపాయాలు మంజూరు చేయడం చాలా సంతోషకరం అని హర్షం వ్యక్తం చేశారు. సిఎం, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పనులను త్వరగా చేపట్టి నూతన భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ రోమన్,సర్తజ్‌హుస్సేన్,ముస్తాఫా,అజర్,అర్షద్,అలీ,ఖాద్రి పాల్గొన్నారు.

## ముక్తికి మార్గము శివనామస్మరణము

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 19,(ప్రభాతవార్త):** సమస్తకోటి మానవవళి శివపామస్మరణ చేసి ముక్తి మార్గాన్ని పొందుతున్నారని గురుస్వామి కమ్మరి భూపాలచారి అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ పరమశివున్ని ఆరాదించే వారికి కష్టాలు ఉండవని అన్నారు. భోళాశంకరుడు కొరిన వారికి కొండంత అండగ ఉంటాడని తెలిపారు. శివనామ స్మరణ చేస్తే సకల రోగాలు దూరమవుతాయని తెలిపారు. భక్తిశ్రద్దలతో స్వామివారికి కొలవాలని అన్నారు. కార్యక్రమంలో కొండియాదయ్య, యాదవరెడ్డి, అంజి, వెంకట్‌రాంరెడ్డి, నర్సింహులు, శ్రీను, హారీష్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 19,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేటగ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు మురళియాదవ్ భహుమతులు ప్రధానం చేశారు. క్రీడాకారులు అన్నిరంగాల్లో రాణించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, శ్రీధర్‌రెడ్డి, రాజేష్‌పటేల్, రాములు, వెంకటేష్, జబ్బార్, రాములు, మాణెయ్య, నర్సింహులు, జహంగీర్, నరేష్, సలీం, అమీర్, రామకృష్ణ, రెడ్డి నర్సింహులు, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీస్ఫూర్తితో యువత ముందుకుసాగాలి

**షాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** సమాజంలోని నేటి యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామంలో నిర్వహించిన గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. నాగర్ గూడ గ్రామం నుండి షాబాద్ అనుమోల్ గార్డెన్ వరకు భారీ పైకి ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా సర్దార్‌నగర్‌గ్రామంలో శివాజీవిగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పెండ్యాల జగదీశ్వర్‌గుప్తా, ఉడుకులకుమార్, మామిడి హరీష్, పల్లాటి అశ్విని, ఉదయ్‌కుమార్, పండాల శేఖర్, చల్ల కొండ రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## శివాజీజీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

**కొడంగల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధిలో తనదైన పాత్రను పోషించాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.కొడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామంలో శివాజీ నూతన విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంను నిర్వహించారు.శివాజీ ఏ ఒక్క కులానికి,సంఘానికి చెందిన వ్యక్తికాదని ప్రతి ఒక్కరు అయనను ఆదర్శంగా తీసుకోవాల్సిన గొప్ప మహారాజు అన్నారు.ఈ కార్యక్రమంలో మధుసూదన్‌యాదవ్,మధుయాదవ్,ఎరన్‌పల్లి శ్రీనివాస్, విజయ్, రాహుల్‌యాదవ్, అంజి, యాదగిరి, విష్ణువర్ధన్‌రెడ్డి, కోట్ల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపేట్‌లో రక్తదాన శిబిరం

**తాండూర్ టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**
తాండూరు పరిధిలోని సీతారాం పెట్ వార్డు నెంబర్ 19 గొంద్లి సమాజం ఆధ్వర్యంలో 395వ శివాజీజయంతి సందర్భంగా రక్తదానశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జుంటుపల్లి వెంకట్ మాట్లాడుతూ.... శివాజీ జయంతి సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయమని గొంద్లి సమాజం సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గొంద్లీ సమాజ్ పెద్దలు సిద్దేశ్వర్ సాగ్రే,ప్రేమ్ కుమార్ సగ్రే,ప్రభాకర్ సగ్ర్, సుభాష్ సగ్రె,బోరే అంబాదాస్,జీత్తు సాగర్,విశాల్,తుషల్ సాగ్రె, సచిన్,సందీప్,ప్రభుత్వ రక్తనిధి కేంద్రం డా.సాయికిరణ్,మోసిన్,శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## శివాజీ ఆదర్శం యువతకు రావాలి

**కొత్తూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
కొత్తూర్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం కొత్తూర్ మున్సిపాలిటీకి కేంద్రంలో ఛత్రపతి శివాజీ 395వ జయంతిని బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శ్రీశివమారుతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శేఖర్‌గౌడ్, నరేస్‌చారి, సందీప్‌సింగ్, ఉదయ్, సుమన్, రాంజీ, మంగలి సురేష్, హర్ష, శ్రీను, రాజు తదితరులు ఉన్నారు.

**జగ్గంగూడ కాలనీలో...**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని జగ్గంగూడ కాలనీ చౌరస్తావద్దగల శివాజీవిగ్రహానికి గ్రామ మాజీసర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా బిజెపి అద్యక్షులు బుద్ది శ్రీనివాస్‌లు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ కాలనీ చౌరస్తా వద్ద గల శివాజీ విగ్రహం వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ ఆశయ సాధనకు కృషి చేద్దామని వారు అన్నారు. లక్ష్యసాధనకు పోరాడుదాం అంటూ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు నాయకులు నరేందర్‌రెడ్డి, నర్సింలుగౌడ్, నరేందర్‌గౌడ్, అనిల్, ఎం.శ్రీనివాస్, ఎం.నాగరాజు, కె.సుధాకర్‌నాయక్, శ్రీనివాస్, దయాకర్, పలువురు యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. అదే విదంగ శామీర్‌పేట, మూడుచింతపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లోనూ శివాజీ జయంతి వేడుకలను యువకులు ఘనంగ జరుపుకున్నారు.

## ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి

**మేడ్చల్, ఫిబ్రవరి 19. ప్రభాతవార్త:**
కార్పొరేట్ విద్యాసంస్థల ధనదాహానికి విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బిజెపి రాష్ట్ర నాయకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఒపాఠశాల యాజమాన్యం ఫీజు వేదింపులతో వారం క్రితం ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని అఖిల తల్లితండ్రులతో కలిసి బిజెపి మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్ నేతృత్యంలో పట్టణంలోని పాఠశాలను సందర్శించి వారికి న్యాయంచేయాలని డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో వేధిస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక విద్యార్థులు బలన్మరణం చెందుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్నదని అరోపించాడు. అసమర్థ రాష్ట్రప్రభుత్వ విదానాలతో అన్ని వర్గాల ప్రజలు, రైతులు, విద్యార్థుల సమస్య జటిలమౌతున్నాయని అన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుధాకర్‌రెడ్డి, ప్రేమ్‌దాస్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణప్రియ, ఈశ్వర్, విష్ణుగౌడ్, రథన్, బాబురాజ్, నాగరాజు, రాగం అర్జున్, వంశీ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# సోమన్‌గుర్తిలో ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ

**పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి,మాజీ ఎంపిపి మల్లేశం**



హనుమాన్ మందిరంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు

**పూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీఆంజనేయ (హనుమాన్)దేవాలయంలో బుధవారం శ్రీఆంజనేయస్వామి, గణపతివిగ్రహం, ధ్వజస్తంభం, నాభిశిల (బొడ్రాయి) పునఃప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్‌జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దైవచింతనకోసం ప్రతిఒక్కరు కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. ప్రతినిత్యం వివిధకార్యక్రమాల్లో నిమగ్నమై వత్తిడికి గురవుతున్న మానవజాతి మనశ్శాంతికోసం దైవచింతనను ఆలవర్చుకోవాలన్నారు. గ్రామానికి చెందిన రామాలయం ఎండోమెంట్‌లో చేర్చేందుకు గతంలో ఆర్థికసహాయాన్ని అందించానని వివరించారు. గ్రామస్తుల విన్నపంమేరకు ఆలయానికి సిసిరోడ్డు,మంచినీటి సౌకర్యం,పాఠశాలకు అదనపు గదులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కాగా గత రెండురోజులుగా ఆలయంలో గణపతిపూజ, పుణ్యాహవచనము, పంచగవ్య ప్రాశన, అఖండ దీపారాధన, ఋత్విక్వరుణ, యాగశాల ప్రవేశము, నవగ్రహ యోగినివాస్తు, క్షేత్రపాల, సర్వతోభద్ర మండల, ఆవహిత దేవతాహవనములు, ధ్యానపుష్ప శయన, అధివాసములు, మొద లైన కార్యక్రమాలు జరిగాయి. ఈసందర్భంగా జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీసంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. వివిధగ్రామాలకు చెందిన భజనమండళ్ళు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలపించారు. హాజరైన భక్తులకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. దీంతో గ్రామం అంతా రామనామ స్మరణతో మార్మోగింది. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, మాజీ ఎంపిపి మల్లేశం, మాజీ సర్పంచ్ సంధ్యా భాస్కర్‌రెడ్డి, బుచ్చన్న యాదవ్, మాజీ ఎంపిటిసి సిరిదేవిక, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు రఘురాంరెడ్డి, రాజేందర్‌రెడ్డి, వెంకటేష్, సుభాన్‌రెడ్డి, మల్లేశం, దేవనోనిగూడెం వెంకటయ్య, లక్కం సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## శివస్వాములకు అన్నదానం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
పట్టణానికిచెందిన అందె మోహన్ నిర్మించిన బంగారుమైసమ్మ దేవాలయంలో బుధవారం టిజి మోహన్, జయంతి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వారి పెళ్లి రోజు సందర్బంగా శివస్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. టిజి మోహన్ మాట్లాడుతూ మానవ జన్మ మహా గొప్పదని, అందులో భక్తిమార్గం చాలా గొప్పదని, మన సంపాదనలో కొంతైనా సేవ కోసం వినియోగించాలని అన్నారు. శివరాత్రి సందర్భంగా శివస్వాములకు అన్నప్రసాదం అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రతిరోజు దాతల సహాయ, సహకారాలతో అన్నదాన కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న నడికుడ రఘునాథ్‌యాదవ్, మహేష్‌యాదవ్, నడికుడ సంతోష్‌యాదవ్, మల్లేష్, అశోక్, దర్శన్ గౌడ్, చిన్నయ్యగారి వెంకటేష్‌యాదవ్, కుమార్, శివస్వాములు కృష్ణయ్య, సత్యం, మహేష్, కమ్మదనం నారాయణరెడ్డి, నరేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.ఎవరైనా శివస్వాములకు అన్నప్రసాదాన్ని ఏర్పాటుచేయదలిస్తే 8096422777 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

## పోచమ్మ గుడికి గేటు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నేత

**నందిగామ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
నందిగామ మండల కేంద్రంలో ఉన్న గ్రామ దేవత (పోచమ్మ) గుడికి ఇనుపచువ్వలతో నిర్మించినగేటును నందిగామ కాంగ్రెస్ యువనాయకుడు శివగళ్ళ సుమన్ ఏర్పాటుచేశారు. పువ్వు పుట్టగానే పరిమళించిన్న చందంగా చిన్న వయసులోనే ఆధ్యాత్మిక చింతనతో అటుగుడులకు, ఇటుబడులకు సేవాకార్యక్రమాలు నిర్వహించడంపట్ల పలువురు నందిగామవాసులు సుమన్ సేవలను ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా గేటు నిర్మాణ దాత సుమన్ మాట్లాడుతూ కొలిచే భక్తుల కొంగుబంగారమై కోరికలు నెరవేర్చే గ్రామ దేవత పోచమ్మ గుడికి గేటు నిర్మించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ పూజలో తుప్పుడు కిష్టయ్య, బొమ్మగళ్ళ రాములు తదితరులున్నారు.

## విద్యావిజ్ఞాన విహారయాత్రకు విద్యార్థులు

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం విద్యా విజ్ఞాన విహారయాత్రకు హైదరాబాద్‌కు వెళ్ళారు.3వ తరగతి నుండి 7వ తరగతి వరకు మొత్తం 65మంది విద్యార్థులు ఈవిహారయాత్రకు వెళ్ళడం జరిగింది.చిలుకూరు బాలాజీ దేవాలయం, డ్రీమ్‌వ్యాలీ, శిల్పారామమ్ తదితర ప్రదేశాలను సందర్శించి విద్యార్థులకు క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడి చరిత్ర,వివిధ అంశాలను ఉపాధ్యాయులు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ రాఘవేందర్‌యాదవ్, ఉపాధ్యాయులు అపర్ణ,అర్చన, శ్వేత,నవనీత,శ్రీలత,కవిత,పార్వతి,సమ్రీన్,సన,హైమద్ పాల్గొన్నారు.

## శివస్వాముల పాదయాత్ర

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
బొంరాస్‌పేట్ మండలపరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామానికిచెందిన 25 మంది శివస్వాములు బుధవారం శ్రీశైలంకు పాదయాత్రగా తలపై ఇరుముడితో బయలుదేరారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఇరుముడులను కుటుంబసభ్యులు, గురుస్వాములతో కట్టించుకొని గ్రామంలో విధులలో శివనామాస్మరణతో శ్రీశైలంకు బయలుదేరారు. శివస్వాములు మండలం, అర్థమండలందీక్షలను స్వీకరించి నియమనిష్టలతో శివునికి ఉదయం,సాయంత్రం పూజలు నిర్వహించి ఒక్కపూట భోజనంతో దీక్షలను కొనసాగించారు.మహాశివరాత్రి వరకు ఈపాదయాత్రను పూర్తి చేసుకొని తలపై ఉన్న ఇరుముడిలో ఉన్న బియ్యం, అమ్మవారి వస్త్రాలు, ఇతర పూజసామాన్లను స్వామివారికి సమర్పించి మహాశివరాత్రిన ఈదీక్షలను విరమిస్తారు. కార్యక్రమంలో శివకుమార్, బస్వరాజ్,అంజి,నరేష్,శ్రీను,కృష్ణయ్య,నవీన్,చిన్న పాల్గొన్నారు.

## మహా కుంభమేళాకు షాద్‌నగర్ భక్తులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళకు షాద్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు వెళ్లారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్, కాంగ్రెస్ నాయకుడు రఘుమారెడ్డి, మిత్రబృందం శ్రీనివాస్ రెడ్డి, నవీన్, జైహింద్ రెడ్డి, ముత్యాలు యాదవ్, ప్రవీణ్ తదితరులు తరలివెళ్లారు. ఇప్పుడు జరుగుతున్న ఈకుంభమేళ 144 ఏళ్లకు ఒక్కసారే వస్తుందని వారు తెలిపారు. సాధారణంగా మనదేశంలో కుంభమేళాలు నాలుగు ప్రాంతాల్లో మాత్రమే నిర్వహిస్తారని, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీ, మహారాష్ట్రలోని నాసిక్‌లలో నిర్వహిస్తారని, 144ఏళ్లకు ఒకసారి జరిగే కుంభమేళాను ప్రయాగ్‌రాజ్‌లోనే నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## శివాజీ జయంతి ఉత్సవాలు

**మేడ్చల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
హైందవ సామ్రాజ్య స్థాపనే ధ్యేయంగా మొఘులాయిలను ఎదరించిన ధీరుడు ఛత్రపతి శివాజీ అని రాష్ట్ర బిజెపినాయకుడు విక్రంరెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మునీరాబాద్ గ్రామంలో బీజేపీ నాయకుడు శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా శివాజీవిగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ మోహన్‌రెడ్డి, నాయకులు కృష్ణాగౌడ్, మల్లికార్జున్ ముదిరాజ్, శ్రీధర్, వెంకటేష్, మధుసూధన్‌రెడ్డి, అర్జున్ బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో శివాజీ జయంతి వేడుకలు

**మేడ్చల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మేడ్చల్ పట్టణంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో శివాజీ విగ్రహనికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు అంజనేయులు ముదిరాజ్, ప్రేమ్‌దాస్, వంశీవిజయ్, శ్రీనివాస్‌గౌడ్, అవినాష్‌చారీ, వంశీరెడ్డి, హేమలతరెడ్డి, కృష్ణప్రియరెడ్డి, పుష్పారెడ్డి, లక్ష్మణ్, మహేష్, అర్జున్, రాజు, వెంకటేష్, నర్సింగ్‌రావు, నాగరాజు, రామచంద్రారెడ్డి, అర్జున్, మధుసూధన్‌రెడ్డి, ఈశ్వర్, రతన్, హరిబాబురెడ్డి, రాజు, సత్య నారాయణ రెడ్డి, నరేందర్,మల్లేష్‌యాదవ్,విజయ్,సాయి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన నాయకులు

**బషీరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
యంజిఎన్‌అర్‌ఇజిఎస్ నిధులకింద గ్రామ అభివృద్ధిపనులను వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ మాధవరెడ్డి బుధవారం మైల్వార్‌గ్రామంలో ప్రారంభించారు.ఈ అభివృద్ధి పనుల ప్రారంభానికి ప్రత్యేక అధికారి బషీరాబాద్ తహశీల్దార్ వై.వెంకటేష్ పాల్గొన్నారు. నిధులు కేటాయించిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి కాంగ్రెస్‌పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉరివేసుకొని యువకుడి మృతి

**బషీరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
కడుపునొప్పి తాళలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బషీరాబాద్ మండలపరిధిలోని నీళ్ళపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.బషీరాబాద్ ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం నీళ్లపల్లి గ్రామానికిచెందిన సాగర్(25)కు గత రెండుసంవత్సరాల నుండి కడుపునొప్పి సమస్యతో బాధపడుతున్నట్లు మృతుడితల్లి నర్సమ్మ పోలీసులకు తనఫిర్యాదులో తెలిపినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. నర్సమ్మ మనవడు అనారోగ్యంతో తాండూర్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న కారణంగా ఆసుపత్రికి వెళ్లింది. ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని ఉంటాడని. తనకొడుకు మృతిపట్ల ఎవరిపై అనుమానాలులేవని మృతుడితల్లి పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నదని తెలిపారు.